# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.*



ఎస్.టి.వి. శేషు, హైదరాబాదు



చిత్రం: పడవల నారాయణ రావు, తెనాలి.

మీ యందరికీ దసరా శుభాకాంక్షలు - దీపావళి కార్యక్రమ వివరాలు: P. 28

TFAS
C/O Dr. R.K. JONNNADA
77 HILLCREST AVENUE
MORRISTOWN, NJ 07960

Bulk Rate
U.S. Postage
PAID
Permit # 55
Somerset, NJ

TO:

ADDRESS CORRECTION REQUESTED

OCTOBER 1985

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్యపత్రిక

సంపుటి 2: అక్టోబరు 1985 సంచిక 10

## The Telugu Fine Arts Society, Inc.

(A Not for Profit Corporation)

77 Hillcrest Avenue, Morristown, N.J. 07960

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1984 - 1986**

*President*
Dr. Rama K. Jonnada
(201) 267-1764

*Vice President*
Mrs. Bharathi Kondisetti
(201) 328-0759

Secretary
Mr. Ram A. Manchi
(718) 565-7543

*Treasurer*
Dr. Muralikrishna Akkapeddi
(201) 267-7424

**Committee Chairpersons**

*Cultural*
Mrs. Vijaya Chalikonda
(201) 873-2420

*Educational*
Mr. Sankara Rao Polepalli
(201) 445-3279

Literary
Dr. K.V. Rao
(718) 886-4647

*Philanthrophic*
Dr. Raja Rao Bandaru
(201) 821-4268

*Social*
Mrs. Jagadamba Bangaru
(201) 780-2292



Editor:
Dr. Kidambi Raghunath
1 Wood Lake Drive
PISCATAWAY, NJ 08876
(201) 463-0876


....


WE ACKNOWLEDGE WITH THANKS THE EDITORS OF ANDHRA JYOTHI WEEKLY AND WISDOM MAGAZINES FOR ALLOWING US TO REPRINT MATERIAL FROM THEIR MAGAZINES.

అట్టమీద: ఆంధ్రజ్యోతి కవితా చిత్రాలలో


## మా మాట

పాఠకులకు, సభ్యులకు, పిల్లలకూ దసరా శుభాకాంక్షలు. మన తెలుగు కళా సమితి ప్రారంభమై రెండు సంవత్సరములు కావస్తున్నది. ఎన్నో కార్యక్రమములను మీ అందరి సహకారంతో జయప్రదముగా నిర్వహించగలిగాము. ఈ నవంబరు న మన సమితికి ఎన్నికలు జరుగుతున్నాయి. వాటి వివరములు మీకు ఈ సంచిక మూడవ పేజీలో ఉన్నాయి. (సెప్టెంబరు సంచికలో కూడా వీటినే ప్రచురించాము.) క్రొత్తవారు ముందుకు వస్తే బాగుంటుంది. మీరందరూ ఈ ఎన్నికలలో పాల్గొనగలరని భావిస్తున్నాము. కోరుతున్నాము. మన సమితి రాజ్యాంగము చూడదలచిన వారు నన్ను గాని (201) 267-1764) కిడాంబి రఘునాథ్ ((201) 463-0876) గారిని గాని సంప్రదించండి.

ఈమధ్యనే పూర్తయిన కుమారి శోభానాయుడు పర్యటనలో కళాకారులకు శ్రమకు తగిన వేతనము లభించకపోగా తాము పెట్టిన రానుపోను ఖర్చులకు కూడా ద్రవ్యము సమకూరలేదు. కాన, సభ్యులు తమకు తోచినంత విరాళములు ఇవ్వమని కోరుతున్నాము. "TANA Cultural Fund" పేరు మీద విరాళములు TAX-DEDUCTIBLE.

న్యూజెర్సీలో ప్రదర్శించబడిన "ఖండాంతిక" VIDEO TAPE (unedited) ఖరీదు $ 25.00. వలయు వారు నన్ను సంప్రదించండి.

సెలవు .... రామకృష్ణ జొన్నాడ అధ్యక్షులు
(కే.ర.)

విషయ సూచిక:


1. మా మాట .................... 2
2. ఎన్నికల నోటీసు .................... 3
3. 20 QUESTIONS ... K.V. Rao .................... 5
4. PROBLEM OF THE MONTH - ANSWER - NEW ONE ... 5
5. అమెరికాలో అండి ... భావరాజు పరబ్రహ్మమూర్తి ..... 6
6. అమెరికాలో తెలుగు కల్చర్ .. గవరసాన సత్యనారాయణ ... 7
7. TANA గురించి .. వేలూరి వెంకటేశ్వరరావు ..... 8,9
8. ANSWERS TO BRAIN-TEASERS 2 - BRAINTEASER-3 ... 10,11
9. ప్రేమలేఖ .. కథ ... సిద్ధార్థ .................... 11
10. రామచంద్రశాస్త్రి .. సమీక్ష .................... 12
11. గ్రేస్, ప్రోగ్రెస్ ... కవిత ... జీయస్సీ మురళి ....... 12
12. గాలి ... కవిత .... వి. పి. చందన్ రావ్ ........ 12
13. DEVOTION & DEVOTEE ... Venkat Kanumalla .... 13
14. మినికథ ... ఒక ఇండియన్ స్టోరీ .. ఫణిపెర రామచంద్రమూర్తి .. 14,15
15. తెలుగువాడి తెలుగు .... పి. యస్. వి. రమణ ..... 14
16. పేరు ఏదయితే నేం .... రాధికా శాస్త్రి .......... 16,17
17. సరదా జ్యోతి .................... 17
18. HEART & HAND FOR HANDICAPPED .......... 18
19. TAX REFORM ACT ... DAMA VENKIAH ...... 19
20. రోలు - మద్దెల . కథ. బజ్జూరి రమేష్ ...... 20,21
21. ఊహించని మలుపు ... 'వెన్నెల' ........ 21
22. అమెరికా యుల్లాలిమము ప్రశ్నలు .. కిరణ్మయి ...... 22,23
23. ANSWERS TO 20 QUESTIONS .......... 24,25
24. దీపావళి వివరాలు .................... 28



OUR ADVERTISERS:

FLUSHING carpet center ... 3; Kamala Enterprises ... 4; Krishna Vempaty ... 6; Venkata S. Gorti ... 7; Ramesh Sakaria .. 9; VRD Systems ... 9; Coral & Jade Novelty 11; Radhika Nagubandi ... 12; Neetha Corals ... 12; STATE BANK OF INDIA ... 17; N. Sethia ... 17; Ram Kolluri ... 18; RK Video ... 19; Paul R. Rayan ... 19; Shamiana Sweets ... 23; Dama Venkiah ... 23; Tajmahal Boutique ... 25; Ali Appliances ... 26; Air India .. 27; Murali Manikonda .... 28:

**PLEASE PATRONIZE OUR ADVERTISERS**


PLEASE PARTICIPATE ACTIVELY
JOIN YOUR FRIENDS AS MEMBERS.

ELECTIONS TO THE BOARD OF TRUSTEES OF THE TELUGU FINE ARTS SOCIETY FOR 1986 & 1987.

The following are the members of the nominating committee as adopted by the Board of Trustees.

Mr. Venkiah Dama, 140-14, Laburnum Ave. Flushing, NY 11355. (718) 762-7173.

Dr. Murty Bhavaraju, 1061 Vail Road Parsippany, NJ 07054. (201) 334-4586

Mr. R.R. Sattiraju, 31 Deerfield Road, E. Brunswick, NJ 08816, (201) 238-3142

NOMINATIONS FROM MEMBERS OF GOOD STANDING OF TFAS, DULY PROPOSED AND SECONDED BY TFAS MEMBERS OF GOOD STANDING ARE INVITED FOR NINE (9) BOARD OF TRUSTEES OF TFAS FOR THE YEARS 1986 & 1987 SO AS TO REACH THE NOMINATING COMMITTEE BY NOVEMBER 15, 1985

ANY PERSON WHO IS A GENERAL MEMBER OF THE CORPORATION FOR NOT LESS THAN A YEAR ON THE 22ND DAY OF OCTOBER, 1985 SHALL QUALIFY TO THE OFFICE OF BOARD OF TRUSTEES.

NOMINATION COMMITTEE, AFTER SCRUTINY SHALL SEND THE BALLOTS TO GENERAL MEMBERS BY NOVEMBER 30, 1985. BALLOTS SHALL BE RETURNED BY DECEMBER 15, 1985 AND THE RESULTS WILL BE ANNOUNCED ON OR BEFORE DECEMBER 31, 1985.

IF THERE ARE NO ELECTIONS RESULTS WILL BE ANNOUNCED ON NOVEMBER 16, 1985 at THE DEEPAVALI FUNCTION THIS YEAR.

THE BOARD OF TRUSTEES WILL ELECT AMONG THEMSELVES CANDIDATES TO SERVE AS PRESIDENT, VICE-PRESIDENT, SECRETARY, TREASURER AND CHAIRPERSONS TO LITERARY, CULTURAL, EDUCATIONAL, PHILANTHROPHIC, SOCIAL COMMITTEES.

THE BOARD OF TRUSTEES WILL BE INSTALLED INTO OFFICE BY THE SATURDAY CLOSEST TO JANUARY 14, 1986.

FOR FURTHER INFORMATION PLEASE CONTACT THE NOMINATING COMMITTEE OR THE BOARD OF TRUSTEES, 1983-1985.

YOUR PARTICIPATION AND COOPERATION ARE GREATLY APPRECIATED.

తె. క. స.






WITH THE BEST COMPLIMENTS FROM

# FLUSHING CARPET CENTER

## 36-51 MAIN STREET, FLUSHING, N.Y.

Monday-Friday 9:30 A.M.-9:00 P.M.
Saturday 9:30 A.M.-6:00 P.M., Sunday 11 A.M.-5:00 P.M.

**353-5000**

FROM STORE TO FLOOR IN JUST ONE DAY

**On Sale**

**OVER 50,000 SQ. YDS. IN STOCK**

**INCLUDING 1984 STYLES AND COLORS SUCH AS • Bigelow • Downs • Cabin Craft • Lees • Mohawk • Masland • Etc.**

S P E C I A L   S A L E   I T E M S   E V E R Y   W E E K

10% REDUCTION WHEN YOU BRING THIS AD

CALL: Mr. ALI REZWANI

# KAMALA ENTERPRISES
## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901
(201) 246-8262

**Y.S. MURTHY**

- Full Line Of Indo-Pak And West Indies Groceries
- Gold (Bangles, Coins & Chains)
- Jewelry (Semi-Precious Stones, Crystal, etc.)
- Sarees
- Video Movies (Tamil Telegu,
- Malayalam & Hindi Movies For
- Rent From $1.00 A Day
- Fresh Vegetables Every Week Including Karive Paku

కరివేపాకు

- **OUR PRICES CAN'T BE BEAT**
  CHECK OUT OUR "SALE PRICES" ON SELECTED ITEMS EVERY WEEK.
- ASK FOR OUR MONTHLY PAYMENT PLAN AT NO INTEREST.

**OPEN SEVEN DAYS A WEEK**
**RAIN OR SHINE**
**STORE HOURS:**
MONDAY THRU FRIDAY
10 A.M. TO 8:30 P.M.
SATURDAY & SUNDAY
8:00 A.M. TO 8:30 P.M.
Conveniently Located

# కమలా ఎంటర్ప్రైజస్

(201) 246-8262

శ్రీ వై.ఎస్. మూర్తి

- రకరకములైన పచారీ సామానులు, దినుసులు,
- బంగారు గాజులు, నాణెములు, గొలుసులు
- నగలు, పగడములు, ముత్యములు, గార్నెట్స్, క్రిస్టల్స్ మొదలగునవి
- చీరలు
- వీడియో సినిమాలు ($1/DAY)
- క్రొత్త కాయగూరలు
- కరివేపాకు
- సరసమైన ధరలు
- నాణ్యమైన సరుకులు

"తగ్గింపు ధరలు ప్రతివారం"

"వారంలో ఏడు రోజులూ"

**SPECIAL WITH THIS FLYER**

A FREE 25 lb. bag of rice or 22 lb. bag of wheat flour for a purchase of $45 or higher in groceries.




YOUTH FORUM

K.V.RAO.

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

In this forum, Telugu Jyothi publishes 20 interesting questions, some tricky some easy, and some thought-provoking. Answers will be provided elsewhere in the issue. Readers are requested to contribute to this forum -Ed.

1. What is the 'origin' of goldfish ?
2. What is kiting in business transactions ?
3. Apart from Rome, Italy, which other city in the world has more fountains than any other city ?
4. Which canyon is deeper than the Grand Canyon and where is it (in USA) ?
5. Amongst the US airlines, which is the first, which is the second, etc in their fleet and in operations?
6. Which food is the commonest cause of asphyxiation in children ?
7. When were the chicken hot dogs introdued and by whom ?
8. How did crocadile get its name ?
9. What are the 4 C's of a diamond ?
10. What flower's lovely fragnance cannot be captured in perfume ? The plant is used for treating corns, while some use it as food.
11. Do you think small fishes can be sold for $ 20,000.00 each ?
12. Our Hindu mythology indicates that Lord Shiva had three eyes (one in the center of the forehead while the other two were in the usual position). Do you think it is possible to have 3 eyes in humans or animals
13. Is there anyhting like a "Society for Indecency to Naked Animals" ?
14. Which is the costliest sneakers in the world ?
15. Who has appeared most often on the front covers of "Time" magazine ?
16. USA business survives on advertisement. Who spends maximum on that ?
17. Which is the FIRST known printed advertisement ?
18. Which is the first bubble gum ?
19. "Time" magazine does not advertise on the front page ordinarily. What was the first consumer product to appear on such rare occasions of the Time?
20. In what minerals does India have a serious deficiency ?

Answers on page no....24,25

---

Answer to September 85 "Problem of the Month" P 6 of that issue :

Q : My Antique china clay watch fell on the floor and broke into 3 pieces. and the numbers in each piece add upto 25,26 and 27 respectively. Suppose it broke into 4 pieces and the number in each piece add up to 4 consecutive numbers, what would be the numbers in each piece ?

A : It is easy to guess the numbers and a preliminary calculation ! You total the total numbers of the watch, i.e., 1 + 2+3+4+5+6 etc and the total you get is 78. You divide this by 4 and you get 19 with 2 remaining. Now you can guess that to get a total of 78, the broken pieces should have totals of 18, 19, 20 and 21 ! Now look for any 2 or 3 or 4 consecutive numbers which can match anyone of these 4 numbers. You got it right ! There should be apiece with the clock numbers 10 and 11 or 10 and 9. The rest you work it out.

The clock would have broken into 4 pieces like this :



..........

PROBLEM OF THE MONTH (October 85) :

Q : What number below 1000, is capable of divided by 64 separate numbers without any balance or remaining left ? (Answer in next moneth issue)

..........

# అమెరికాలో తిండి:

శ్రీ భావరాజు పరబ్రహ్మమూర్తి
PARSIPPANY, NEW JERSEY.

"అబ్బే! ఇవ్వాళ శనివారం, అన్నం తినవండీ, అని ఒక డజను పూరీలు, వండిన కూరలు, అరడజను ఆవడలు, మరికొన్ని బొండాలు, "రెండు ప్లేట్" స్వీట్లు ఆరగించారు కొన్నాళ్ళ క్రితం మా యింటికి వచ్చిన అతిథి. ఈ దేశానికి వచ్చిన కొత్తల్లో మా ఆవిడ శనివారాలు కొంచెం యిబ్బందిగా వుండేవి. ఇక్కడ మనని శనివారమే పిలుస్తారు సాధారణంగా, అందుచేత శనివారం మరో రోజుకు మార్చుకోమని నేనిచ్చిన సలహా కొన్నాళ్ళ తరువాత ఆమోదించింది.

అసలు ఈ శనివారం భోజనాలు సమస్యే. శనివారాలు అందరిళ్ళలోనూ పొట్ట బ్రద్దలయ్యేలాగ తినకపోతే ఈ weight గొడవ ఉండదు కదా! పాపం, పిలిచిన వాళ్ళు కష్టపడి వండి బల్లమీద ఏమాత్రం చోటు మిగలకుండా వంటకాలు పెడితే సుష్టుగా తినకపోతే ఏం బాగుంటుంది?

నిజానికి అమెరికాలో తిండి మీద శ్రద్ధ చాలా ఎక్కువ. బాగా భోజనం చేసినా సినిమాలకు, షాపులకు వెళ్ళిన వెంటనే బోవెతు చిరుతిండి కొనుక్కుంటారు. రైళ్ళలోనూ, కార్లలోనూ వెళ్తూ తిండి కనపడినప్పుడల్లా బాగుంటుదని అవసరం వున్నా లేకపోయినా రుచి చూస్తారు. ఒక లావుపాటి అమెరికా ఆయన సన్నగా వున్న భారతీయునితో అన్నాట్ట, "నిన్ను చూస్తే మనదేశంలో కరువు అనుకుంటారు," అని. వెంటనే భారతీయుడు "మిమ్మల్ని చూస్తే ఆ కరువుకు కారణం తెలుస్తుంది", అని అన్నాట్ట. అసలు లావుగా వున్నవాళ్ళని హాస్యం చేయడం బాగుండదు. వాళ్ళు సాధారణంగా చాలా మంచివాళ్ళు. దానికి కారణం ఎక్కడో చదివాను: "వాళ్ళు దెబ్బలాడనూ లేరు. పారిపోనూ లేరు కనుక".

మా పిల్లలు చిన్నప్పుడు సరిగా తిండి తినడం లేదని మా ఆవిడ అనుకునేది. ఇప్పుడు వాళ్ళకి ఏమి పెట్టినా సరిపోదు. DUKES OF Hazard లో BOSS HOGG లాగా తింటుంటారు ఎప్పుడూ. పని దగ్గరకు వస్తే, "తిండికి తిమ్మరాజులు, పనికి పోతురాజులు" అనే సామెత గుర్తుచేస్తారు. చిన్నప్పుడు మేము కూడా అంతే. "తిండి కలిగితే కండ కలదోయ్, కండ కలవాడేను మనిషోయ్", అని గురజాడవారు అన్నారు కదా అని బాగా తినేవాళ్ళం. చదువుకు బెంగుళూరు వెళ్ళినప్పుడు ఆ వాతావరణం, తిండి బాగా పడి, మొదటి సారి సెలవులకి ఇంటికి ఒక 15 పౌనులు ఎక్కువపై వెళ్ళాను. మరి మా అమ్మ కళ్ళజోడు సరిగ్గా లేదేమో, "అదేమిటి అంత చిక్కిపోయావురా" అంది.

ఆ తరువాత అమెరికాకి వచ్చిన క్రొత్తల్లో శాఖాహారిగా UNIVERSITY RESIDENCE లో వుంటూ తినడానికి ఏమీ లేవని బెంగలో బోలెడు పాలు, ICE CREAM లలో మరొక 20 పౌనులు పెరిగాను. ఈ మాటు సెలవులకి వెళ్ళినప్పుడు మట్టుకు మా అమ్మ కళ్ళజోడు వేసుకోకపోయినా చిక్కావని అనలేదు. నేను మట్టుకు అప్పటినుంచి అనేకవిధాలుగా చిక్కడానికి ప్రయత్నించాను. "ఈసురోమని మనుషులుంటే దేశమేగతి బాగుపడునోయ్" అని కదా యీమధ్య HEIGHT-WEIGHT TABLES లో WEIGHTS ఎక్కువ చేశారు! ఈ క్రొత్త TABLES వచ్చిన వెంటనే చిక్కడానికి నేను చేస్తున్న నా ప్రయత్నాలను విరమించుకొన్నాను. శని, ఆదివారాలు జరిగే విందుభోజనాల తరువాత మిగిలినవి సోమవారం, మంగళవారం మా ఆవిడ GARBAGE లో పారేసేముందు మీరు తింటారా అంటే నేను వద్దనను.

ఈ విందు భోజనాలు మన తెలుగు కార్యక్రమాలలో కూడా జరుగుతున్నాయి. కమిటీ మెంబర్లు వంటలు వండే వాళ్ళకోసం గాలించి, గాలించి చివరకు ఎప్పుడూ చేసే వాళ్ళకే పనులప్పగిస్తారు. ఈ మధ్య వెళ్ళిన ఒక కార్యక్రమంలో నేను భోజనశాలకి కొంచెం ముందు వెళ్ళడం జరిగింది. ఏర్పాట్లు జరుపుతూన్న ఇద్దరు ఆడవాళ్ళు ఎందుకో కంగారుపడుతున్నారు. "ఏమండీ, NO.2 కూరావిడ వచ్చినట్టు లేదూ", అని ఒకావిడంటే, రెండవ ఆవిడ, "అంతేకాదు. NO.3. పచ్చడి ఆవిడ కూడా రాలేదు." అంది. "అయితే బాగా కారం కలిపితే అందరూ తక్కువ కలుపుకుంటారు కూరా, పచ్చళ్ళు" అని సలహా యివ్వబోయి నాకెందుకులే అని ఊరుకున్నాను.

భోజనాల సమయంలో ప్రక్కనున్న ఒకాయనతో "ఎవరు బాబూ చేసినది. ఈ పకోడీలు అసలు ఉడకలేదు" అని అన్నాను. ఆయన చిన్న వెకిలినవ్వు నవ్వి గబగబా అక్కడినుంచి వెళ్ళిపోయారు. ప్రక్కనే ఉన్న మా ఆవిడ, ఆ వెళ్ళిపోయిన ఆయన భార్యగారు తెచ్చినవే యీ పకోడీలు అని, ఆ భర్తగారే ఇటువంటి పెద్దవంటలకి వేయింపు వేయిస్తారని చెప్పింది. వెంటనే నేను నోరు తెరుచుకుని కాసేపు ఉండిపోయాను, నోట్లో వున్న ఉడకని పకోడీని మింగ లేక . . . . . . . . . . . . . .

**ఉత్త-మాభర్త**

ప్రపంచంలో ప్రతి పురుషునికీ "ఉత్తమ ఇల్లాలు" లభిస్తుంది. కాని ఏ ఇల్లాలికీ ఉత్తమ భర్త లభించదు.

**Krishna M. Vempaty**
ATTORNEY AND COUNSELLOR AT LAW

*All legal services including Discrimination, Real Estate, Wills, Estates Accidents, Family Law & Immigration*

BACHELOR OF LAWS (OSMANIA)
MASTER OF LAWS (OSMANIA)
MASTER OF COMPARATIVE LAWS
(PENNSYLVANIA—IVY LEAGUE)
FORMERLY OF THE DELHI LAW FACULTY

1123 BROADWAY
ROOM 302
NEW YORK, NY 10010
(212) 242-3333

# అమెరికాలో తెలుగు 'కల్చర్'

రెండేళ్లకొకసారి అమెరికా, కెనడాలలో ఉన్న తెలుగువారు కలుసుకొని ఆవకాయ, గోంగూర పచ్చళ్ళు తిని, తెలుగు కవితలు విని చవిచూసి, తెలుగు వారి నాట్యాన్ని, కూచిపూడిని తిలకించి, త్యాగరాయ కృతులను విని, సగం తెలుగులోను, సగం ఇంగ్లీషులోను చర్చలు జరిపి, తిరిగి ఎవరి ఇళ్లకు వారు వెళ్లిపోతారు.

ఈ సంవత్సరపు తెలుగు సమ్మేళనానికి ప్రత్యేకత ఉంది. అమెరికాలో సినిమా ఉత్పత్తి కేంద్రం అయిన హాలీవుడ్ ఉన్న నగరం లాస్ ఏంజిల్స్‌లో జరిగాయి తెలుగు సభలు. గత సంవత్సరం ఒలింపిక్స్ ఇక్కడే జరిగాయన్న సంగతి పాఠకులకు గుర్తు ఉండే ఉంటుంది. పెద్ద ఎత్తున, అందంగా, అట్టహాసంగా ఏ పనైనా చేయాలని కోరుకుంటారు లాస్ ఏంజిల్స్ నగర వాసులు. లాస్ ఏంజిల్స్ అంటే దేవతల నగరం అని కదా అర్థం. మన తెలుగువారు కూడా ఏ మాత్రం తీసిపోకుండా హాలీవుడ్ స్టైలులో చేశారు సభల ఏర్పాట్లు.

మూడు రోజుల సభ నిర్వహణకు 75 వేల డాలర్లు 10 లక్షల రూపాయలు ఖర్చు అయిందని అంచనా. 1985 జూలై 5, 6, 7 తారీఖుల్లో దాదాపు 500 తెలుగు కుటుంబాల వారు సభలకు హాజరయ్యారు. అందులో కొందరు సభల ఖర్చు నిమిత్తం రూ. 6,500 లు చందా ఇస్తే, సాధారణ సభ్యులు రూ. 1,300 లు రుసుం చెల్లించారు. లాంగ్ బీచ్‌లో సువిశాలమైన స్థలంలో అందమైన భవన సముదాయంలో సభలు జరిగాయి. ఒకరోజులో నడుపుకుని రాగల్గిన కుటుంబాలు కార్లలో వచ్చాయి. దూరాన ఉన్నవాళ్లు విమానాల్లో వచ్చారు. అమెరికా తూర్పు తీరం నుండి పశ్చిమ తీరం మూడువేల మైళ్ల దూరంలో ఉంది. కారులో ప్రయాణం చేస్తే అయిదు రోజులు గడుస్తుంది.

ఈ విడత సమ్మేళనంలో మూడు అంశాలను చర్చించారు. అ. సంస్కృతి బదలీ, ఇ. సాంకేతిక శాస్త్రం బదలీ, ఉ. ఆంధ్రప్రదేశ్‌లో అమెరికా తెలుగు వారి పెట్టుబడి. చర్చలు సుదీర్ఘంగా జరిగాయి. చర్చలు వేడిగాను, వాడిగాను ఉన్నాయి. ఎంత వాడిగా ఉన్నాయంటే తల వెంట్రుకను నిలువుగా చీల్చే శక్తిని కలిగి ఉన్నాయి.

సంస్కృతిని బదలాయించటం ఏమిటి అని అడక్కండి. అది ఏమైనా పదార్థమా — పేకేజి పెట్టెలో పెట్టి పంపించడానికి. తెలుగునాడులోని సంస్కృతి మొక్కను, అమెరికా గడ్డపై ఎలా నాటాలా అని చర్చ. సంస్కృతి, మతం విడరాని బంధంతో ఇమిడి ఉన్నాయి. ఇది గ్రహించే కాబోలు అమెరికాలోని భారతీయులు, న్యూయార్క్‌లో గణేశుగుడి, పిట్స్‌బర్గ్‌లో శ్రీ వేంకటేశ్వరుని దేవాలయం, హూస్టన్ టెక్సాస్‌లో మహాలక్ష్మి ఆలయం, చికాగోలో రెండు దేవాలయాలు నిర్మించి, హిందూమతాన్ని పిల్లలకు బోధిస్తున్నారు.

దేవాలయాల్లో పూజలే కాక, సంగీత కచేరీలు, నాట్య ప్రదర్శనలు, కవుల ప్రసంగాలు ఏర్పాటవుతాయి. సంస్కృతి బదలాయింపు మనకు తెలియకుండానే జరిగిపోతుంది. చర్చల్లో ఈ అంశం ద్యోతకమవలేదు. అయితే ఆచార్య వెల్చేరు నారాయణరావు ఒక సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. అమెరికాలోని తెలుగు పిల్లలు తెలుగులో కాక ఇంగ్లీషులోనే ఆలోచిస్తారు అని. ఉదాహరణ కూడా చెప్పారు. ఆయన ఇండియా నుండి అమెరికా తిరిగివస్తూ, న్యూయార్క్ నుండి వాళ్ల ఇంటికి ఫోన్ చేశారట. వారి అమ్మాయితో నేను, నాన్నని న్యూయార్క్ నుండి పిలుస్తున్నాను, అన్నారట. అది విని, ఆ చిన్న కూతురు ఇలా ప్రశ్నించిందట (: "హుజ్ దిస్ మిస్టర్ నారాయణరావ్"? ఇప్పుడు పిలుస్తున్నది మిస్టర్ నారాయణరావా?).

ఆయన అచ్చం తెలుగువాడు. తెలుగు భాషా బోధనాచార్యుడు విస్కాన్సిన్ యూనివర్సిటీలో ఆ పిల్ల సమాధానం విని నిర్ఘాంతపోయాడట. అమెరికా పిల్లలలా ఇంగ్లీషులో ఆలోచించి, అమెరికా సంస్కృతికి అనుగుణంగా ఇచ్చింది ఆమె సమాధానం. ప్రముఖ నర్తకి, బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీమతి రత్నపాపకూడా చర్చల్లో పాల్గొన్నారు.

సాంకేతిక బదలీ చర్చ బాగుంది. తమకు తెలిసిన సాంకేతికతను తెలుగు గడ్డపై దించాలని మనవారి ప్రయత్నం. ఇప్పుడు అమెరికాలో ఫ్యాషనుగా ఉన్న "హైటెక్" ను ఆంధ్రలో తీసుకురావాలన్న కోరిక చర్చల్లో వెల్లడయింది. అయితే కొంతమంది గ్రామీణ ప్రాంతాలకు ఉపయోగపడే సాంకేతిక విజ్ఞానాన్ని బదలాయించాలని కోరుతున్నారు. భారతీయ ప్రజల జీవన ప్రమాణాన్ని పెంచే సాంకేతిక విజ్ఞానం కావాలి మనకు. అంతే కాని అమెరికాలోని పాత మిషన్లు విప్పి ఆంధ్రప్రదేశ్‌లో బిగిస్తే మనకి ఒరిగేది ఏమీ ఉండదు.

ఆంధ్రప్రదేశ్‌లో అమెరికా తెలుగు వారి పెట్టుబడి అన్న అంశం మీద, నోరు విప్పితే వాళ్ళు దొరికిపోతారేమో అన్న భయంతో చర్చ జరిగింది. పారిశ్రామిక రంగంలో 'రిస్క్' అనేది ఉంటుంది. కొత్త కంపెనీలు అమెరికాలో అయితే కాంపిటీషనుకు తట్టుకుని నిలబడాలి. అదే ఆంధ్రలో అయితే ప్రభుత్వ రక్షణ, ప్రభుత్వ సంస్థల సహకారం ఉంటాయి. పారిశ్రామిక రంగంలోని నియమాలు వివిధ దేశాల్లో రకరకాలుగా ఉంటాయి. జపాన్ పరిశ్రమల్లోని కార్మికుల పనితనం, కొరియా దేశంలోని ప్రభుత్వం — పారిశ్రామిక వేత్తల అనుబంధం, అమెరికా దేశపు ఉత్పాదక శక్తి ఆయా దేశాల్లోనే కనిపిస్తాయి. అలాగే భారత దేశంలోని తక్కువ వేతనాలు మరో దేశంలో లేవు. ఇంతవరకు ఎక్కువ పరిశ్రమలు అమెరికా తెలుగు వారు స్థాపించలేక పోయారంటే కారణం రిస్క్ తీసుకోకపోవడం, దేశీయ శాసనాలపై, పద్ధతులపై గౌరవం లేకపోవడమే.

శాస్త్రజ్ఞులు, వర్తకులు, వైద్యులు, కవులు విడివిడిగా చర్చలు జరిపారు.

బరువైన చర్చలతో తల భారం పెరుగకుండా రాత్రిపూట శ్రీ జనార్దన్ కచేరి, కుమారి శోభానాయుడు బృందం వారి కూచిపూడి నృత్యం, శ్రీమతి రత్నపాప, (హ్యూస్టన్ టెక్సాస్) భరతనాట్య ప్రదర్శన ఏర్పాటు చేసి సభికులను రంజింప చేశారు.

- గవరసాన సత్యనారాయణ*

తేట తెనుగున మాట
తెలుపరా ప్రతి చోట. — శ్రీ.శ.

* డా. గవరసాన సత్యనారాయణ గారు అయిదవ ఉత్తర అమెరికా తెలుగు సమ్మేళనములో "ఆంధ్రప్రదేశ్‌లో కాన్సర్ నివారణ" గురించి వ్యాసము చదివారు. అమెరికాలో మొట్టమొదట వెలువడిన "తెలుగు భాషా పత్రిక" సంస్థాపకులలో ఒకరు.

ఏకపత్నీ వ్రతము
ఎలుగెత్తు మన
మతము
వేల్పు భార్యలతో!
శతము!!
ఓ కలానవలమూనా
— ఆరుద్ర

ఆంధ్రప్రభ, 1985 ఆగస్టు 20, మంగళవారం నుండి పునర్ముద్రితం.


WITH THE BEST COMPLIMENTS FROM:

VENKATA S. GORTI

ATTORNEY AT LAW

349 East 149th Street

Suite 710

BRONX, NY 10451.

(212) 292-4403


01845 1284

# తానా (TANA) గురించి ..... 

శ్రీ వేలూరి వేంకటేశ్వరరావు, చికాగో, ఇల్లినాయ్.

అయిదవ TANA సమ్మేళనం లాస్ ఏంజలెస్‌లో జూలై 5-7, '85లో బాగా జరిగాయని రాజకీయ నాయకులూ, కొందరు సామాన్యులూ అనడం సంతోషించ దగ్గ విషయం. తానా సన్నాహక సంఘం, లాస్ ఏంజలిస్ తెలుగు వారు రాత్రనక, పగలనక కష్టపడి కృషి చేశారు. వారినందరినీ యిందుకు అభినందించి తీరాలి. ఈ ఉత్సవాల నిర్వహణ కోసం 75,000 డాలర్లయిందట. 1987 లో 150,000 డాలర్లు బహుశా ఖర్చు కావచ్చు. అయితే యీ సభలు ఎందుకు మొదలయ్యాయి? ఏ రకంగా మారుతున్నాయి? వీటి పర్యవసానం ఏమిటి? వీటి వల్ల మనం సాధించగలిగిందేమిటి? అని ఒక్క సారి వెనక్కి తిరిగి చూసుకుంటే సాధారణ తెలుగు వాళ్ళకి నీరసం, నిరాశ, నిస్పృహ కలుగుతాయి.

సరదాగా అమెరికాలో వున్న తెలుగు వాళ్ళందరూ రెండేళ్ళ కోసారి ఓ చోట కలిసి, పాత స్నేహాలు నెమరు వేసుకుని, క్రొత్త స్నేహాలు చేసుకుని, మనవే అనే ఆట, మాట, పాటల్లో ఉమ్మడిగా పాల్గొని, మన భిన్న సంస్కృతిని మన అమెరికన్ తెలుగు పిల్లలకి గర్వంగా, ప్రత్యక్షంగా చూపించి, వాళ్ళకి యీ భిన్నత్వంపై ప్రేమ, గౌరవం, సహృదయత కలిగించడం - ఇదీ తానా ముఖ్యోద్దేశ్యం. తిరిగి ఎవళ్ళ వూళ్ళు వాళ్ళు వెళ్ళేక, చాలా రోజుల పాటు ఎంతో తియ్యని జ్ఞాపకాలతో తృప్తి చెందడం. ఇది పాతరోజుల మాట. రాను రాను ఈ విధమైన తృప్తికి బదులు, చాలా మంది తెలుగువాళ్ళలో ఒక రకమైన అసంతృప్తి మొదలయ్యింది. నిరివిగా జనం పాల్గొనడం మానుకొంటున్నారు. దీన్ని కేవలం తెలుగు వాళ్ళ బద్ధకం క్రింద జమకట్టెయ్యడం సబబు కాదు. తానా గాడి తప్పి, తన ధ్యేయాన్ని ప్రక్కకు పెట్టేసిందేమోనన్న అనుమానం రెండేళ్ళ క్రిందటే పొడచూపింది. అందుకు దృష్టాంతాలు యీ అయిదవ సభలలో కొట్టొచ్చినట్టు కన్పిస్తున్నాయి.

తానా ఈ గత ఎనిమిది ఏళ్ళల్లో, అమెరికా తెలుగువాళ్ళ సాంస్కృతిక సంస్థగా పురోగమించడానికి బదులు, కేవలం ఒక ప్రత్యేక వర్గానికి రాజకీయ సంస్థగా పరిణామించింది. ఈ పరిణామం ఒక్క సారిగా రాలేదు. ఎప్పుడయితే, తెలుగునాట రాజకీయ నాయకులలో ప్రత్యేక సంబంధ బాంధవ్యాలు పెంచుకుందామని కొద్దిమంది తానా నాయకులు కుతూహలం చూపించారో, అప్పటినుంచే, తానా పతనం ఆరంభమయింది. సాధారణ ప్రజలతో సంబంధాలకీ, ప్రభుత్వాలతో చుట్టరికాలకీ ఒకరకంగా పొత్తు కుదరదు. రాజకీయాలు, రాజకీయ నాయకులూ చాలా ముఖ్యం అనుకున్న ఏ లాభాపేక్ష లేని సంస్థ చరిత్రలో యింతవరకూ పురోగమించలేదు. ఇక్కడ వున్న మనకి, ఇక్కడ పెరుగుతున్న మన పిల్లల భవిష్యత్తుకీ, తెలుగునాటి రాజకీయాలతో ఉద్రేకమయిన బాదరాయణ సంబంధం కల్పింపచూడటం, మన వేళ్ళతో మన కళ్ళనే పొడుచుకోవడం. ఆ సంబంధాలకి ప్రత్యేక స్థాయి నిచ్చి, గత రెండు సంవత్సరాలుగా తానా యిక్కడి తెలుగు వాళ్ళకి దూరం అయిపోయింది. అనుకోకుండా దీనికి ఆంధ్రప్రదేశ్ లోని ప్రస్తుత ప్రభుత్వం దోహదం చేసింది. అదెల్లాగ అంటారా? ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈసారి ఉత్సవాల పేరుతో, కొద్దిమంది కళాకారులకి, మరికొంతమంది రాజకీయనాయకులకీ అమెరికా యాత్రార్థం, గగనయానానికి టికెట్లు పంచియిచ్చింది. అయితే యిదేదో దురుద్దేశ్యంతో ప్రభుత్వం చేసింది అనడం లేదు. కళాకారుల్ని, రాజకీయ నాయకుల్ని కలిపి 'మీరుతా ఈ అమెరికా ఉత్సవాలకి వెళ్ళరండి' అనడంలో వచ్చిందే పెద్ద చిక్కు. ఈ రెండు రకాల వాళ్ళనీ ఉమ్మడిగా పంపడంతో, — తానా కార్యకర్తల్లో రాజకీయ నాయకులకి గొడుగు పట్టే అభిలాష ఎక్కువవడం వల్ల, ఇదీ చివర పరిణామానికి దారితీసింది.

కళాకారులు ఆంధ్రదేశంనుండి యిక్కడకు ఎందుకు వస్తున్నారు? ప్రభుత్వ సహాయం లేనప్పుడు కూడా వారంతట వాళ్ళే ఎందుకు వచ్చారు? - వాళ్ళ కళా కౌశలం నలుమూలలా ప్రదర్శించి ప్రశంసలందుకోవడానికే - మళ్ళీ ఒకసారి మనకే, మన పిల్లలకే మన భిన్నత్వంలోని గొప్పతనాన్ని గుర్తు చెయ్యడానికి.- అయితే జరిగిందేమిటి? లాస్ ఏంజలిస్‌లో సభలు ముగియక పూర్వమే, కళాకారులు, కవులు, చిత్రకారులు ఒకరేమిటి - వాళ్ళనీ, వీళ్ళనీ పిలిచి, 'బాబూ! మీ వూళ్ళో మా కార్యక్రమం, ఏర్పాటు చేయండి ఏదో రకంగా - ఏ గుడిసెలోనైనా మా ప్రదర్శన పెట్టించండి' అని బతిమాలు కోవడం చాలా శోచనీయం. "అదేమిటి స్వామీ! మీకు తానా వారు, ఏ వూళ్ళు ఎప్పుడు వెళ్ళాలో ఏ కార్యక్రమం యివ్వలేదా?' అనడుగుతే, 'అయ్యా! మా మానాన మేము పోవలసిందే. తానా గురించి మమ్మల్నడక్కండి' అని వారి సమాధానం. తానాకి కళలు, సంస్కృతి అనేవి కేవలం ఊతపదాలయ్యాయి. ఈ ఖురషాలో, తానా రానురానూ ఒక ప్రత్యేక వర్గానికి ప్రతినిధిగా తయారయ్యింది. ఈ ప్రత్యేక వర్గానికి, రాజకీయాలలో, తెలుగునాట రాజకీయ నాయకులలో పొత్తు ముఖ్యంగానీ, ఇక్కడి సాధారణ తెలుగువాళ్ళ అభిలాషలతో పని లేదు. మంత్రులకీ, శాసనసభ్యులకీ, ప్రైవేటు పార్టీలిస్తే, కనీసం వాళ్ళ పదవిలోనున్న యీనాళ్ళూ, మన వాళ్ళకి కావలసిన పనులు అక్కడ తెలుగునాడులో చేసిపెట్టవచ్చు. ఈ కవులకీ, చిత్రకారులకీ, కళాకారులకీ, మన సమయం వ్యర్థం చెయ్యడం జోగీ జోగీ రాసుకోవడం లాంటిది!

దేనికదే చెప్పుకోవాలి. జరిగిన తమాషా ఏమిటంటే, లాస్ ఏంజలిస్‌లో విజయం చేసిన ఈ రాజకీయ నాయకులు - వీళ్ళల్లో మంత్రులున్నారు, శాసన సభ్యులున్నారు - వీరిలో ముఖ్య అతిథులుగా పేర్కొన బడ్డ వాళ్ళు, తానా సభల సన్నాహక సమితి వారు ఏర్పాటు చేసిన విందుకు రాకుండా, ఎటో మాయమయిపోయారట! వీళ్ళు సభలు వదిలేసి, ఏవో ప్రైవేటు పార్టీలకు హాజరవుతున్నారని తెలుసుకుని - సన్నాహక సంఘ పెద్దలు, ఇతరులు ముక్కుమీద వేలు వేసుకుని నోరు నొక్కుకున్నారుట! అయితే వాళ్ళు యిక్కడకు వచ్చిందీ, ప్రభుత్వం వాళ్ళను లక్షలు లక్షలు ఖర్చుపెట్టి యిక్కడకు పంపించిందీ, బహుశః ఆంధ్రప్రదేశ్‌లో అమెరికన్ తెలుగువాళ్ళ పెట్టుబడుల గురించి కావచ్చు. అందుకు వాళ్ళు యిక్కడి తెలుగు వాళ్ళందర్నీ కలవాల్సిన అవసరం ఏముంది? కొద్దిమందే, అందులోనూ ప్రస్తుతం కొన్ని వర్గాల వాళ్ళే కోట్లకు కోట్లు పెట్టుబడి పెట్టడానికి సుముఖత చూపిస్తున్నారు. అందుకోసం ప్రత్యేక వర్గాల ప్రయివేటు పార్టీలే ముఖ్యం

TANA గురించి... (Contd.)

ఇది ఎంత రహస్యంగా జరుగుతే, అంత మేలు మనవాళ్ళకి! అదే నిజమయితే ఒక్కప్రశ్న. వీళ్ళ యీ ఉత్సవాల పేరుతో యిక్కడకు రావడం ఎందుకు? వాళ్ళ పదవులు ఊడిపోయే లాగా ఎప్పుడన్నా రావచ్చుగా, రహస్యంగా!! ఈప్రశ్నకి, పబ్లిక్‌గా సమాధానం తానావాళ్ళు యివ్వలేరు పాపం! ఇస్తే, కళలూ, సంస్కృతీ కేవలం మాకు ఒక అలంకారం మాత్రమే నని ఒప్పేసుకున్నట్టు కాదూ!

ఏ మాటకామాట చెప్పుకోవాలి. తానా సంతర్పణాల పేరుతో మనకి ఎప్పుడూ కొందరు భట్రాజులు ఆంధ్రప్రదేశ్ నుంచి దిగుమతి అవుతూనే వుంటారు. వాళ్ళకి తానా సౌందర్యం, దేవేంద్ర సభల్ని మరిపించేట్టు వుందని సభా నిర్వాహకుల్ని "మువ్వనూరు కళ్ళయింద్రుడివి", "పాదరసం చంద్రుడివి", "మళ్ళేవచ్చే సంతర్పణాలకి నన్ను పిలిపించే ఏర్పాటు చేస్తావ్ కదూ!" అని కవితలోనూ, వచనంలోనూ యాచన చేస్తారు. తానా ఈ రకం వారికోసం కాదు, యిల్లాంటి వాళ్ళ చేత పొగడ్తలు రాయించుకోవడానికి కాదు, అని తానా కార్యకర్తలు నిర్ణయంగా చెప్పే నిజాయితీ వున్నప్పుడే, తానా తన విధ్యుక్తధర్మాన్ని నెరవేర్చకలదు. ప్రస్తుతం తానా తన ధ్యేయాన్ని ప్రక్కకు నెట్టినప్పుడు, ఇంకా ధర్మప్రసక్తి ఎందుకు?

ఇకపోతే, మంత్రుల ప్రయివేటు పార్టీలకీ, వాళ్ళ రహస్యయానాలకీ, ప్రత్యేక వర్గాలతో భేటీలకీ, తానా కార్యవర్గం తమకేమీ సంబంధం లేదని అంటుంది. లేకపోతే, యిదంతా మా ఘనతేనని బాకా వాయించుకుంటారా? తానా, ఈరెండు సంవత్సరాలలో, యిక్కడి తెలుగువారికి దూరమయి పోయింది. అది యిప్పుడు ఒక ప్రత్యేకవర్గానికి చెందిన సంస్థ. ప్రైవేటు క్లబ్బు. ఎందుకంటారా? తానాకి ఆనవాయితీగా, రెండేళ్ళ పండుగ అవంగానే క్రొత్త కార్యవర్గం వస్తుంది. ఈసారీ అంతేను. ఇదివరలో తానాలో పదవులకి ఎవరెవరు పోటీ చేస్తున్నారో అందరికి తెలిసేది. ఇప్పుడు అదంతా 'సందట్లో సడేమియా' అన్నట్లు, పెద్ద రహస్యం. పోటీలు లేకుండా, అంతా మనమంచి వాళ్ళనే' ఎన్నుకునేందుకు ఈప్రత్యేకవర్గాలు "ఐక్యత" అన్న ముసుగులో యింకా గుద్దులాడుకుంటున్నారు. "అందర్నీ సంతృప్తి పరచడం" అనే మిషలో పదవులని పంపకం చేస్తున్నారు. అందరూ మన వాళ్ళే అయితే, అసలు గొడవే వుండదు. అప్పుడు మరీ నిర్భయంగా, మన స్వంతపనులకోసం, మనం తానా గొడుగుని స్వేచ్ఛగా వాడుకోవచ్చు. ఇకపోతే, కళలు, సంస్కృతి, తెలుగు పోరాలు, పాత క్రొత్తవాళ్ళ కలయిక అంటూ, యిలాంటి ధ్యేయం వున్న అమాయకులు ప్రక్కకి తప్పుకుంటారు. చేతనవుతే, అల్లాంటి పనులు- ఆ పనికి రాని పనులు - వాళ్ళే చేసుకుంటారు. ఈ కళలూ, సంస్కృతీ, ఇవన్నీ కూడు బెట్టేనా ? కోట్లు గడించేనా? యీ యిటువంటి వక్రాలోచనలతో, వక్రరాజకీయాలు చేపట్టి అమెరికా తెలుగువాళ్ళకి దూరం అయిపోవడానికి, పరోక్షంగా తెలిసో, మరి తెలియకో, తెలుగుదేశప్రభుత్వం కూడా దోహదం చేయడం అమెరికా తెలుగువాళ్ళ దురదృష్టం.

[చికాగో GCTS ద్వారా వెలువడుతున్న "తెలుగు వెలుగు" (September 1985) నుండి కొన్ని స్వల్ప సవరణాలతో - రచయిత, సంపాదకుల, అధ్యక్షుల అనుమతితో పునర్ముద్రణ.) ఇందులోని అభిప్రాయాలు రచయిత స్వంతం. తెలుగు జ్యోతి, తెలుగు కళాసమితి ఈ అభిప్రాయాలకు బాధ్యులుకారు.

— కే.ర. — సంపాదకులు.


*"You Only Need Experience, Established and Reliable Travel Service When You Fly, Why Not Try Us."*

FOR ALL YOUR DOMESTIC & INTERNATIONAL TRAVEL NEEDS PLEASE CALL

**RAMESH SAKARIA**

**FUTURES TRAVELS INC.**

IATA

ATC

Complete Travel Service
260 5th Ave., Suite 1206, NYC, NY 10001
Office (212) 532-2180 • Res. (212) 343 1379 eve.
Remember to Call Futures for Your Trip to Florida this Summer for Motel Accomodation

VRD SYSTEMS

CONSULTANTS

SPECIALIZES IN

IMS
CICS
IDMS

13 AGATHA DRIVE
EDISON
NEW JERSEY 08817
(201) 287-2189

ANSWERS TO BRAIN TEASERS - 2 OF SEPTEMBER, 1985. "SUBBARAO"

WE APOLOGIZE FOR SOME INADVERTENT ERRORS IN THE EARLIER TEASERS. WE REGRET ANY INCONVENIENCE THEY MAY HAVE CAUSED.1) Answer to Brain Teasers - 1 # 3 should be: The devotee had 14 coins and gave away 8 coins at each temple. 2) Brain Teasers -2 #6 The words in the square should read ATLAS & THESE not ATLAR & THERE. 3) Brain Teasers - 2 # 5d is a repitition of Brain Teasers - 1.4) Brain Teasers - 2 # 5b There is only one blank. ..... Editor.

1. Measure 3 oz cup full of sugar and empty those 3 oz into the 5 oz cup. Now the 5 oz cup has 3 oz of sugar. Measure once more with the 3 oz cup and fill the 5 oz cup. Now there is 1 oz in 3 oz cup. Empty the 5 oz in a large container and transfer 1 oz from 3 oz cup into the 5 oz cup. Measure 3 more oz and transfer it into the 5 oz cup. Now the 5oz cup has 4 ozs and the large container 4 ozs.
2. Run both the 7 minute and the 4 minute sand clocks when you begin the chemical reaction. Flip the 4 minute sand glass over, when it runs out. Flip the 7 minute sand glass when it runs out. By the time the 4 minute sand glass runs , 8 minutes would have been over and the 7 minute sand glass would have collected 1 minute worth of sand in the bottom cup So, flip this up again for additional minute. When this runs out, another minute is up and the experiment can be stopped. ( 8 minutes plus one minute.)
3. The deduction of the correct answer essentially depended upon the girls being very smart and each knowing the other's smartness. Geeta figured, "If Seeta or Neeta were to find, when they look at other's heads, one red and one green, they would have easily figured out that they must be wearing red right away, in order for all of us to have raised our hands. Since they didn't come out right away with the answer, they must not have seen red and green when they looked. Therefore, I could not be wearing green. I must be wearing a red hat.
4. This probably was easy, Wasn't it? 35 minutes is the correct answer. Each five minutes the spider advances 1 foot. In 30 minutes, it would have advanced six feet. In the next 5 minutes it would go up 3 feet (9 feet) and reach the web.
5. a) 19 & 20. It is really a combination of two series, of alternate numbers: 3,7,11 & 15 progression by adding 4 successively, the alternate numbers of 5, 10, 15 by adding 5.
   b) U. This was easy probably, the number of missing letters keeps increasing by one successively.
   c) 160. Each number has two component numerals: the tens position (left numeral) keeps doubling (1 - 2 - 4 - 8), the singles position (right) decreases by two(8 - 6 - 4 - 2).
   d) SORRY. IT IS A REPITION FROM BRAIN TEASERS - 1. 54 & 13.
6. YOU CAN YOURSELF GENERATE A NUMBER OF SQUARES.
7. Cut the link that connects the 2nd link to the 4th link and remove it. Now he is left w with one open link, one two link chain and one four link chain. The single open link pays the first day. The second day he pays up with the two link chain and takes back the single open link.and so on.for the successive days by juggling and exchanging these 4, 2 and one link chains.

---

BRAIN TEASERS - 3 (For answers see November 1985 issue) "SUBBARAO"

1. A milkman has 10 litres of milk in a 10-litre container. In addition, he has a 7-litre and a 3-litre container, both empty. He has to dispense five litres of milk in one of his won containers? Could you help him do it?
2. A group of bees are flying sucking honey from flowers. They approached a lake with lotuses. One of the bees said, " If each of us take one lotus, one of us will be without a lotus." Another bee observed, "Well, if two of us alight on each lotus, one lotus will be extra." How many bees and lotuses are there?
3. There is 24 oz. of wine in a 24-oz. bottle and there are three additional bottles that measure 5, 11 and 13 ozs. respectively. Using these 4 bottles only, can you divide 24 oz. wine into three 8-oz. portions?
4. One of the four girls emptied the cookie jar.
   Seeta: "Geeta did it." Geeta: "Suneeta did it." Neeta: "I did not do it."
   Suneeta: "Geeta lied when she said I did it."
   If only one of them is telling the truth, who is the culprit?
5. Ten persons were walking down the street when strong wind blew their hats off. A boy picked them up and gave each one hat back. What are the chances of exactly ne of the people receiving their own hats back?

Brain Teasers - 3 (Continued)

6. Remember the "Bandit and King" problem in Brain Teasers - 1. Here is a variation. This time the notorious bandit is a well-known gambler. When the bandit was finally caught and produced in the court, the king said, "I will give you a chance to gamble for your life. Tomorrow in the court, you will pick up one folded paper out of two and it will decide your fate." That night while in prison, he overheard that the king was going to write "death" on both the papers to put him away for good. He was quite sad, but he saw a chance to win his life. How is that possible?
7. Fill in the blank: 65 33 -- 9..

---

# ప్రేమ లేఖ

మేమంతా కట్టకట్టుకొని జగ్గారావు ఇంటికి వెళ్ళాము. అలా వెళ్ళటానికి చాలా కారణముంది నేను. రాజు. తిలక్. డాన్‌గాడు మొత్తం అందరం ఒకే కాలేజి. ఒకే సెక్షన్. అంతా సీనియర్ ఇంటరే.

మేము వెళ్ళేసరికి జగ్గారావు అస్థమా వచ్చినవాడికి మల్లే అవస్థపడుతూ కనిపించాడు. నిన్నటిదాకా కూడా అతనిలో అంతులేని జీవకళ కనిపించింది. కానీ ఈరోజు వాడు వెలిసిపోయిన రంగులా వున్నాడు.

మమ్మల్ని చూడగానే వాడికి అంతులేని నీరసం అంతరాల్లోంచి తన్నుకొచ్చినట్లుంది. పీల గొంతుతో "ఏమిటి? అంతా ఇలా నా కొంపమీదికి వచ్చిపడ్డారు" అన్నాడు.

డాన్‌గాడు ఒక్కసారిగా గొంతు చించుకొని "నీ కొంపని ఓ కొలిక్కి తెద్దామని" అంటూ అరిచేడు.

జగ్గాగాడు కళ్ళు చిట్లించుకొని "అసలే నా రోజులేం బావోలేదు. మీరేం చేసినా.... ...." అంటూ ఏదో వాగబోయాడు.

ఇంతలో జగ్గాగాడి అక్క భళ్ళున కర్టెన్ తెరుచుకుంటూ బయటకొచ్చి "నీకు ఇందాకనగా చెప్పాను. దారం- సూది తెమ్మని. అప్పుడే నీకు పొగరొచ్చేసిందా?" అంటూ అడిగింది.

జగ్గాగాడు అప్పుడే మొలిచిన గరికలా చిన్నగా అల్లాడి "ఇదుగో–తెస్తున్నానే" అన్నాడు.

జగ్గారావు అక్క "హుం" అనేసి వెళ్ళిపోయింది ఆ గాలికి కర్టెన్ పైకెగిరి కిందకు వాలింది.

మేమంతా విస్తుబోతూ చూశాము. ఇంతవరకు జగ్గాగాడింట్లో వాడంటే అందరికి భయం. వాడికెవరూ చిన్నపని చెప్పటానికి కూడా ధైర్యం చెయ్యలేరు. ఒక వాళ్ళ నాన్నగారు తప్ప ఇంట్లో అందరంటే ఎంత లెక్క.లేదో-జగ్గాగాడికి వాళ్ళనాన్నంటే అంత భయం కూడా. కానీ ఈ రోజు వీడు వాళ్ళ అక్క అథారిటీకి 'కోమా'లోకి వెళ్ళిన పేషెంట్‌లా అయిపోయాడు.

తిలక్ గాడు చిన్నగా విజిల్ వేసి "ఏమే కుంకా! యాటైపోనాది నీకు?" అని ప్రశ్నించాడు.

జగ్గాగాడు మమ్మల్నందరిని మేడపైకిచేర్చి కడవపోతగా గగ్గోలుపెడుతూ "మన కాలేజీ బ్యూటీ రీటా నాకు సంక్రాంతి గ్రీటింగ్ పంపి దాన్లో ఓ లౌలెటర్ కూడా చేర్చింది" అన్నాడు.

నేను ఆశ్చర్యంగా "అయితే" అన్నాను.

జగ్గాగాడు కళ్ళతో అగ్నిపొగలు నాకేసి చిమ్ముతూ "అది మాఅక్క చేతిలో పడింది. దానికి పనులు చేసిపెట్టకపోతే ఆ లెటర్ నాన్నగారికి చూపిస్తానంది" అన్నాడు గోలగా.

నేను కళ్ళు పెద్దవి చేసి "నీకు 'లౌ' లెటర్ వచ్చిందా?" అన్నాను.

వాడు వాడిచరకత్తిలా నాకేసి చూసి "ఏం? రాకూడదా?" అన్నాడు.

నేను భుజాలు ఎగరేసి "హబ్బే! ఎందుకు రాకూడదూ? అందులోనూ రీటా అంటున్నావు" అంటూ నసిగాను.

వాడు మండిపడేలోపున రాజుగాడు "ఏమని రాసిందిరా?" అన్నాడు.

డాన్‌గాడు ఓ పోజిచ్చి"– "నేను నిన్ను ప్రేమిస్తున్నాను. త్వరగా పంచదార కార్డు, లేదా ఓ గ్యాస్ స్టవ్ సంపాయించు" అని ఉంటుంది" అన్నాడు.

జగ్గాగాడు అగ్నిపర్వతం బద్దలైనట్లు గట్టిగా బొబ్బరించి "తొందరగా తగలడతారా? నేను సూదీ-దారం తెచ్చుకోవాలి." అన్నాడు.

ఇంతలో జగ్గాగాడి తమ్ముడొచ్చి "ఓ....రే....య్! అక్క ఒక కిలో చింతపండు తెమ్మంది" అనేసి పారిపోయాడు.

వాడిమొఖం పీకేసిన తాటికాయలా తయారైంది.

అలా వాడి మానాన వాడివి ఒదిలేసి మేము బయలుదేరాం.

మధ్యదోవలో నేను "ఆ లెటర్ నేనే రాశానని చెప్పేద్దాంరా?" అన్నాను

తిలక్‌గాడు సైకిల్ బ్రేక్ వేసి ఆపి "ఇంకా నయం! కొన్ని రోజులు పోనీ. ఇప్పుడే చెబితే ఫెయింట్ అయి పడిపోతాడు." అన్నాడు.

"ఎందుకు అవుతాడు?"

తిలక్ గాడు జాలినంతా కళ్ళల్లో చూపిస్తూ "అసలే ఉత్తరం అక్క చేతిలో పడి ఏడుస్తున్నాడు అసలా ఉత్తరం రీటా రాయలేదని తెలిస్తే బావమీంచి దూకి ఆత్మహత్య చేసుకుంటాడు." అన్నాడు.

—సిద్ధార్థ


CORAL & JADE NOVELTY

80-35, 159TH STREET, JAMAICA, N.Y. 11432

CORAL, JADE, OPAL, AMETHYST, MALACHITE, TURQUOISE, GOLDSTONE, TIGEREYE, GARNET, HEMATITE, CRYSTALS & JAPANESE PEARLS

FASHION JEWELRY SETS IN CUBIC ZIRCONIA
CORAL ROSE & JADE LEAVES
MANY MORE COMBINATIONS

GOLD BANGLES

FREE COLORED BROCHURES: Send stamped & self addressed No. 10 envelope (39ct. stamp)

FOR MAIL ORDERS CALL OR WRITE TO:
SHANTA BHAT (718) 591 5154

## శ్రీ మల్లాది రామచంద్ర శాస్త్రి గారి కవితా జల్లు : శ్రీ మల్లాది శ్రీనివాస్ ధ్వన్యానుకరణ,

విశాఖ విజయ సాహితీ సంస్థాపకులు, స్వాతంత్ర్య యోధులు, కవిప్రముఖులు శ్రీ మల్లాది రామచంద్రశాస్త్రి గారి కవితాగోష్ఠి సెప్టెంబరు 8న Mountain Lakes Public library లో జరిగింది. సుమారు 40 రచనలను చేశారు. 25వ ఏట 'విశ్వవీణ' రచించారు. మధువీచి, శ్రేయోరాజ్యం, మార్గదర్శి రచనలు ప్రసిద్ధి చెందాయి. 71వ వయస్సులో కూడా చలాకీగా గత 50 ఏండ్ల తెలుగు కవితా రీతులను గురించి మాట్లాడారు. ఆయనకు లోకంలో ఇద్దరే దాతలు. ఒకడు రవి. మరొకడు సుకవి. రవి తేజస్సునిస్తాడు సుకవి బుద్ధిని, కాంతిని ఇస్తాడు. ప్రపంచానికి మహా సంపద ప్రసాదించిన వ్యాస వాల్మీకులంటే ఆయనకు మక్కువ ఎక్కువ. నవీనమనీ, విప్లవమనీ మన సాంస్కృతీ ప్రసాదకులను విమర్శించడం అజ్ఞానమన్నారు. కవితలు, కవులు, గాయకులు, విద్వాంసులు ఎందరో పుట్టిస్తారు. జీవిస్తారు. సమాధి చెందుతారు. కానీ మంచి కావ్యం అజేయం అన్నారు. విశ్వంలో ఖ్యాతి చెందిన భారతీయ సంస్కృతిని మరువవద్దన్నారు. "దేశపరంగా కోతలు, జాతి పరంగా గీతలు, మత పరంగా వాతలు, అతుకుల దుర్గతి బతుకులు" అని ఆవేదన పడ్డారు. ఆ తరువాత మల్లాది శ్రీనివాస్ ప్రముఖులననుకరించి MIMICRY చేశారు. అందరూ ఎంతో బాగుందన్నారు. తెలుగు కళాసమితి ఆయనకు, చి. శ్రీనివాస్ కు జ్ఞాపికలనందించింది.

" ఈ మధ్యాహ్నం మల్లాది వారలు
వినిపించిన కవితా ధారలు
కలకాలం కవ్వించే రస ధారలు
కలకలం కలిగించే అసి ధారలు" కి. ర.

"మల్లాది శ్రీనివాస్
బెస్టాఫ్ ది ఛాయిసెస్
కావాలోయ్ నీ విద్యకు
థౌజెండ్ సక్సెసెస్." కిర

"How could you swindle people who trusted you?" asked the judge.
Replied the con man: "Your honor, it's almost impossible to swindle people who don't trust you."

## కొత్త వేదం ... ౧

### గ్రేస్ .... ప్రోగ్రెస్

వేదాల గోదాములన్
వరి
గోతాములన్ తీసి
ఉపనిషదుద్యాన వనమ్ములన్
కరి
వేపాకు దూసి
మంత్రాల తంత్రాల
పండు చింతలు రాల్చి
పచ్చి పులుసులు చేసి
మూఢ నమ్మకాల పోపులన్ వేసి
చేసి తెచ్చినదీ పులిహోర రాశి
చేసి తెచ్చినదీ పులిహోర రాశి.

కులగోత్రాల ఆకులన్
వేర్వేరు బారులన్ మేసి
రండహో తమ్ములూ రండి రండి
బాబులన్నలున్న
ప్రాచీన యుగాల కేసి
అభినవ ప్రాచీన తరాల కేసి

— సీయస్సే మురళి
MINEOLA, NEW YORK.

[ ఇది 'కొత్త వేదం' అనే తరగతికి చెందిన ప్రక్రియలో మొదటి గీతం దీన్ని వేదోపారంగా చదువుతే బాగుంటుంది.]

### గాలి

'గాలి' అంటే
ఏమనుకున్నావ్?
కొమ్మ కొమ్మలోని
ఆకు ఆకూ
కలిసి కదిలితే
గాలి!

గాలి
పూలను దువ్వితే
పరిమళం!
నేలను దున్నితే
ధూళి!

—వి. పి. చందన్ రావ్

For Your Legal Needs in the Tri-State Area

**RADHIKA S. NAGUBANDI**
**ATTORNEY AT LAW**

49 Maple Avenue, New City, NY 10956

- REAL ESTATE
- IMMIGRATION
- MATRIMONIAL
- WILLS
- PROBATE
- PARTNERSHIPS
- INCORPORATIONS
- ESTATE PLANNING
- BUSINESS MATTERS

- *Admitted to practice law in NY, NJ, CT & MN*
- *Juris Doctor (cum laude), Hamline School of Law, MN*
- *Recipient of American Jurisprudence Awards*
- *Bachelor of Law, Andhra University, India*

APPOINTMENTS CAN BE MADE IN NEW YORK & NEW JERSEY

**(914) 634-3696 — (914) 634-4004** (evenings)

CORALS, PEARLS , JADE , CRYSTALS
TURQUOISE AND COSTUME JEWELRY
AT DISCOUNT PRICES

NEETHA CORALS
IMPORTER

CALL : NEETA ACHARYA
TEL 212-779-2947
34-36 , 70 TH STREET
JACKSON HEIGHTS, NY 11372
* 4 BLOCKS FROM SAM & RAJ *
* 2 MILES FROM HINDU TEMPLE VIA NORTHERN BLVD *
* OPEN 7 DAYS BY APPOINTMENT
* MAIL ORDERS WELCOMED

ABOUT HINDU RELIGION

Venkat Kanumalla, Ph.D.

## DEVOTION AND DEVOTEE

Unlike the previous 4 articles published in the last 4 issues, the author has approached this subject as a series of questions and answers. TFAS hopes the readers will appreciate this approach. Pundit Kanumalla is willing to write on any aspect of Hindu religion on readers' request. -Ed

Q : What are the qualities of a devotee ?
A : A devotee should have ten qualities : 1. He is not at all envious; 2. He is a friend to all living entities; 3. He is having piety; 4. He does not think himself a proprietor of anything; 5. He is free from ego; 6. He is equal both in happiness and in distress; 7. He is forgiving; 8. He is always satisfied; 9He is always engaged in the service of God with determination; 10 His mind and intelligence are in agreement, and totally surrendered to the Lord.

Q : Can you eloborate on the above ?
A : The above 10 qualities at a devotee will never put anybody into difficulty nor he will be put into difficulty and anxiety by anyone. Neither he grieves nor rejoices. He is desireless. He always maintains purity of thought, speech, and action. He does not perform anything expecting the results. He is without cares. He neither craves for happiness nor abhors distress. He never laments for anything. He renouces both auspicious and inauspicious. He is equal to friends and enemies. He is equiposed to praise and to censure; heat and cold; fame and infamy; and to all dualities. He maintains silence and does not care for any dwelling place.

Q : Are there any devotees with all these qualities ?
A : Yes ! Prahlāda, Nārada, Parāsara, Pundarīka, Vyāsa, Ambasrisha, Suka, Saunaka, Hanuman, Tukāram, Nāmadeva, Rāmanuja, Vallabha, Sabari, Vidura, Sudāma, Guha, and many many more.

Q : What will happen to a devotee who tries for self-realisation but can not attain perfection in this birth ?
A : Such a devotee will progress towards perfection in his next birth, starting from where he left in his previous birth.

Q : What guarantees are there that such a devotee will not perish ?
A : The supreme Lord, Narayana, in his incarnation as Krishna promises that His devotee will never perish. (in Bhagvadgita)

Q : How to become a devotee ?
A : Engage yourself and your mind always in the thinking of the supreme Lord. Try to imbibe the above 10 qualities. Follow the footsteps of great de devotees of the past. Worship the supreme Lord with faith.

Q : Are there any short cuts ?
A : Yes; there is only one short cut : always chant the name of the supreme Lord "Om Namō Nārayanāya".

Q : How about the mind ? How to control it ?
A : Yes; it is very difficult to control the mind from wandering. But you will certainly control only when you start practising the devotional service and renouncing the worldly pleasures.

Q : How to know what all is answered above, is authentic ?
A : It is authentic because the answers are all taken from Gita (Bhagavadgita)

Q : What is the supremacy of Bhagavadgita ?
A : Bhagavadgita is the only section of the entire Hindu scriptures that is spoken by the supreme Lord Himself. Bhagavad Gita is the milk, Gita-Amrita, milked by Krishna, making all the Upansihads a cow, and the calf being Arjuna. Hence the supremacy.

.-.-.-.-.-.-.-.-.-.-.-

Now, judge for yourself : Are you a devotee ???
A person paying $ 100 for Abhisekham in a temple is certainly 20 times, NOT more devoted, than a person who pays $ 5.00 for an archana for the Lord ! It is the DEVOTION with which the prayers are offered !

## కాలమ్ దాటని కథ

రామనాథం నాలుగడుగుల పొడుగుంటాడు. పొట్టిగా ఉంటాడని, రామనాథం బాధ పడని రోజు లేదు. ఆ వీధిలో అతనికున్న నిక్‌నేమ్ 'లిల్లిపుట్' పొడుగు పెరగడానికి ఎన్నో మందులు వాడాడు. పత్రికల్లో అడ్వర్టైజుమెంట్లు చూసి బోల్డన్ని పుస్తకాలు తెప్పించాడు. ఎక్సర్‌సైజులు చేశాడు. కానీ అతని సైజు మార లేదు. ఓ శుభఘడియన, రామనాథానికి లైటు వెల్గింది. ఊరికి పదిమైళ్ల దూరంలో ఉన్న ఓ అడవిలో తనను అలాపుట్టించిన బ్రహ్మ గురించి తపస్సు చేయాలని నిశ్చయించుకున్నాడు. అతనితపస్సుకు బ్రహ్మలోకంలోని సెక్రటేరియట్ వణికింది. బ్రహ్మ ప్రత్యక్ష్యమయ్యాడు... 'భక్తా ఓ వరం కోరుకో అని సెలవిచ్చాడు. రామనాథం, సంతోషంతో, తన బాధ బ్రహ్మతో మొరపెట్టుకున్నాడు. ''స్వామీ నన్ను ఇంత 'షార్ట్'గా ఎందుకు పుట్టించావ్? అందరూ నన్ను 'లిల్లిపుట్' అంటున్నారు. నన్ను మరో 'టుఫీట్'

## తెలుగు వాడి తెలుగు

ఎత్తుకు పెంచెయ్యి. అలాగే 'ప్రపోర్షనల్'గా బాడీని కూడా! లేకపోతే, సన్నగా కన్పించను? బ్రహ్మ కాసేపు బుర్ర గోక్కుని, ''నాయనా భక్తా! నీమాటలేమిటో నాకర్థం కాలేదు. నేను అన్ని భాషలు విడివిడిగా అర్థం చేసుకోగలను. మాట్లాడగలను. కానీరెండు భాషల సమ్మేళనం నాకు అర్థ కాదు. కాబట్టి చెబితే పూర్తిగా ఒకే భాషలో చెప్పు'' అన్నాడు. రామనాథం తన తప్పు గ్రహించి, ''సారీ స్వామీ. ఇంగ్లీషులోనే అడుగుతాను'' అని, "Oh god! Made me a man of six feet and also..." ఆ తరువాత ఏ పదం వాడాలో అర్థకాక తికమకపడ్డాడు. రామనాథం టెన్త్‌క్లాస్ వరకే చదివాడు పాపం! బ్రహ్మ అసహనంగా మొహం పెట్టాడు. ఇలా కాదని, తెలుగులోనే ప్రారంభించాడు చివరికి, ''స్వామీ.. నేను చాల పొట్టిగా ఉండడం నాకేం బాగాలేదు కాబట్టి నన్ను మరో 'twele inches' పెంచు..'' అన్నాడు, తనకలవాటయిన భాషలో బ్రహ్మ చిరునవ్వు నవ్వాడు. 'ఈ తెలుగువాడి గతి ఇంతే' అనుకుంటూ అంతర్థనమయ్యాడు.

— పి.యస్.వి.రమణ.

సన్యాసిరాజు కళ్ళుతెరిచి ఆవులించాడు. పక్కనే నిద్ర పోతున్న భార్యని ఓసారి చూసి జీవితం అంత పొడుగాటి నిట్టూర్పు విడిచి లేచి కూర్చున్నాడు. రెండు క్షణాలు నిశ్శబ్దంగా తనకి తానే 'కీ' ఇచ్చుకొని మంచం దిగాడు.

'పాలు తేవాలి' అని గుర్తుచేసుకొని డబ్బులు వెతుక్కొని పాలబూత్‌వైపు పరుగుతీశాడు. 'హమ్మయ్య. పాలు దొరికాయి ఇవ్వాళ్టికి' సంతృప్తిగా అనుకున్నాడు సన్యాసిరాజు. అట్నించి మార్కెట్‌కి వెళ్ళి చౌకరకం కూరగాయలు చౌకగానే కొనగలిగాడు. సంతృప్తి పడ్డాడు సన్యాసి.

ఇంటికొచ్చి షేవింగ్ సెట్ తీసుకున్నాడు. 'హమ్మయ్య' కొత్త బ్లేడుతో చిన్న వెధవ పాతపెన్సిలు చెక్కలేదు. గడ్డంగీసుకొని పెరట్లోకి వెళ్ళాడు. నీళ్ళున్నాయి. అంటే పంపు పద్నిముషాలైనా వచ్చిందన్నమాట. సంతృప్తిగా స్నానం చేశాడు సన్యాసి.

కాఫీ తాగి పాకెట్లో మిగిలిన ఒకేఒక్క సిగరెట్ ముట్టించి, పెళ్ళాన్ని కూరలోకారం ఎక్కువ వెయ్యొద్దని డెమొక్రటిక్‌గా హెచ్చరించి, సైలెన్స్‌గా ఉండని పిల్లలకి 'సైలెన్స్' అని చెప్పి పేపర్ తీశాడు. సన్యాసి. పెద్ద వాడింకా నిద్ర లేవలేదు. పెద్దపిల్ల ఏం చేయాలో తోచక ఇంటిపని చేస్తోంది. పేపరు చూశాడు సన్యాసి.

ధరలు పెరిగాయి. విమాన ప్రమాదం, రెండు రేపులు, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం ఎలా? అనే సంపాదకీయం, నూర్రోజులు నడిచిన చెత్త సినిమా ప్రకటన, సిల్వర్ షూట్స్ అప్, తుఫాను బాధితునికి ముఖ్యమంత్రి ఓదార్పు—పేపరంతా పరమ దరిద్రంగా ఉంది. పక్కన పడేయబోతూ మొదటి పేజీలో కింద ఉన్న 'కరువుభత్యం పెంపుదల' చూసి సంతృప్తి పడ్డాడు సన్యాసి. లేచి నిలబడ్డాడు.

కూరలో కారం ఎక్కువైనందుకు పెళ్ళాన్ని కోప్పడి (తిట్టే హక్కులేదని సన్యాసికి ఎలాగో తెలిసిపోయింది), 'కారం ఎక్కువెయ్యకపోతే అందరికీ చాలదు' అనే ఆవిడ పాతపాట విని భోజనం ముగించి, పాంట్ షర్ట్ వేసుకొని అద్దంలో చూసుకున్నాడు. భుజం మీద డార్నింగ్ కనిపించింది. 'అబ్బే ఎవడూ చూడడు' సంతృప్తిపడ్డాడు సన్యాసి. స్లిప్పర్సు బానే ఉన్నాయి. ఓహోహో...నిన్న వేయించిన సైకిల్ పంక్చర్ లీక్ కాలేదు. తృప్తిపడ్డాడు సన్యాసి.

ఆఫీసుకి లేటు కాలేదు. సంతకంచేసి కుర్చీలో కూలబడ్డాడు సన్యాసి. మేనేజర్ ఘాటుగా తిట్టలేదు. డ్రాఫ్టింగ్ బాగాలేకపోయినా తప్పులు లేవు. సెకన్లు నిముషాలై లంచవర్ వచ్చింది. జేబులో అర్థరూపాయి ఉంది. కాంటీన్లో టీ తాగి సంతృప్తిగా సీట్లోకి వచ్చాడు సన్యాసి.

కుర్చీలో కూర్చుంటూ పక్కటేబుల్‌వైపు చూశాడు. మిస్ చంద్రకళ నవ్వింది. బాగుంది. తనూ కొంతమేర అందగాడేనన్నమాట. సంతృప్తి పడ్డాడు సన్యాసి. అప్పుడెప్పుడో కాలేజీలో చదివే రోజుల్లో తను మాత్రమే ప్రేమించిన రోజీని గుర్తుతెచ్చుకొని ఉబ్బి తబ్బిబ్బై ఫైల్లో మునిగాడు సన్యాసి సంతృప్తిగా.

ఆఫీసు అయిపోయింది. బైటపడ్డాడు సన్యాసి. మిత్రుడు కాఫీకి పిలిచాడు. కాఫీ టిఫినూ పూర్తిచేసి సిగరెట్ ముట్టించి సంతృప్తిపడ్డాడు సన్యాసి. అలా వెళ్తుంటే కిరాణాకొట్టువాడు పిలిచాడు. అప్పువిషయం అడిగాడు. తీర్చిపారేస్తానని 'కరువుభత్యం' ఆసరాగా చెప్పాడు. అప్పు అలా తీరిపోతుందని సంతృప్తిపడ్డాడు సన్యాసి. బట్టలకొట్టు వాడికీ, లాండ్రీవాడికి, పేపరువాడికి, ఫాన్సీ షాపువాడికి కూడా అదేమాట చెప్పి, అంతే మోతాదులో తృప్తిపడ్డాడు సన్యాసి. ముందుకి నడిచాడు.

వరసగా ఉన్న సినిమా హోర్డింగులు చూస్తూ ఆగిపోయాడు. ఆ సినిమాల్లో పన్నెండు తప్ప మిగతావన్నీ (రెండంటే రెండే) తనెప్పుడో చూసేశాడు. సంతృప్తి పడ్డాడు సన్యాసి.

అరరె...అక్కడేమిటీ అంత జనం? చాలా ఆశ్చర్యంగా అటువైపు నడిచాడు సన్యాసి. ఎవరో సినీతార కొత్త థియేటర్ ప్రారంభోత్సవానికి వెళ్తోందిట. అభిమానులు కారాపి స్తన, జఘున పరీక్ష చేస్తున్నారు. దగ్గర

## స్వపరిచయం

